
రంగవల్లుల వద్ద చిన్నారి


శిల్ప బృందావనంలో..ఎర్రబెల్లి సతీష్‌రావు తదితరులు


కూకట్‌పల్లిలోని పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో..

భోగిభాగ్యం


భోగి మంటల వద్ద ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో సోమవారం తెల్లవారుజాము నుంచి భోగి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యేలు, పలువురు కార్పొరేటర్లు, పలు పార్టీల నాయకులు తెల్లవారుజాము నుంచే భోగి మంటలు వేసి వేడుకల్లో పాల్గొన్నారు. అదే విధంగా ఆలయాలను సందర్శించి స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పలువురు కుటుంబసభ్యులు తమ ఇళ్లలోని చిన్నారులకు భోగి పళ్లు పోసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ భోగి మంటలు వేసి వేడుకల్లో కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. – కూకట్‌పల్లి


జలవాయువిహార్‌లో..


అవంతినగర్ తోటలో..


సఫ్దార్‌నగర్‌లో ..


ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న రామకృష్ణ గౌడ్


మూసాపేటలో..

నియామకం



మోతీనగర్: మూసాపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా ఎర్ర స్వామిని జిల్లా ఎన్నికల అధికారి తాళోజి ఆచారి సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎర్ర స్వామి మాట్లాడుతూ..పార్టీని సంస్థాగతంగా పటిష్ట పరచడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. తనను అధ్యక్షుడిగా నియమించినందుకు కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

సుల్తాన్‌పూర్ ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించిన వీసీ



కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూ సుల్తాన్‌పూర్ ఇంజినీరింగ్ కళాశాలను వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వరరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహ, ఫార్మసీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ సునీతారెడ్డి, ఇతర బోధనా సిబ్బంది వీసీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ కళాశాలలోని తరగతి గదులు, గ్రంథాలయం, వసతి గృహాలు, భోజనశాలను పరిశీలించారు. కళాశాల అధ్యాపకులు గడియార స్తంభం, ఆడిటోరియం నిర్మాణం, ఫార్మసీ కళాశాల విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించారు. ఈ ప్రతిపాదనలను పరిశీలించిన వీసీ రిజిస్ట్రార్‌తో చర్చించి వాటిని అమలు చేయాలని ఆదేశించారు.

మహా రుద్రయాగంతో ముగిసిన యాగాలు


పూర్ణాహుతి యాగం నిర్వహిస్తున్న విష్ణుభట్ల లక్ష్మీ నరసింహ శర్మ

మోతీనగర్: యజ్ఞహోమాలు నిర్వహించడం వల్ల శాంతి సౌభాగ్యాలు, సుఖః శాంతులు కలిగి ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని భరద్వాజ శ్రీ విద్యాపీఠం వ్యవస్థాపకుడు విష్ణుభట్ల లక్ష్మీ నరసింహ శర్మ పేర్కొన్నారు. మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో భరద్వాజ శ్రీ విద్యాపీఠం, ఎంసీహెచ్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి ప్రారంభమైన లక్ష్మీ నారాయణ చండీ మహా రుద్ర యాగం ఈ నెల 13 వరకు నిర్వహించారు. ఉదయం 4 గంటలకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్ర పూర్వక పూజలు, ఉదయం 7 గంటలకు ఆవరణలో దేవత హోమం, 9 గంటలకు మహా రుద్ర యాగం, మహా పూర్ణాహుతితో ఘనంగా ముగిసింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పౌరోహితులకు నూతన వస్త్ర సంభావనను ఎంసీహెచ్ఎస్ మాజీ అధ్యక్షుడు నలమాల్పు అంజిరెడ్డి దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు బిజముల నాగేశ్వరరావు, నాయకులు సురేష్, రమణ, బొమ్మగాని సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు



సుభాష్‌నగర్: ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గులాం కలీం నేతృత్వంలో కబ్జారాయుళ్ల పన్నాగానికి చెక్ పెట్టాడు. గత రెండ్రోజులుగా సెలవురోజులు అయినప్పటికీ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. సోమవారం గాజులరామారం డివిజన్ దేవేందర్‌నగర్‌లోని సర్వే నెంబర్ 342 ప్రభుత్వ స్థలంలోని నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు.

కొంపల్లి బీజేపీ అధ్యక్షుడిగా సతీష్‌సాగర్

కుత్బుల్లాపూర్: కొంపల్లి మున్సిపల్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా పెద్దబుద్దల సతీష్‌సాగర్ నియమితులయ్యారు. ప్రస్తుత అధ్యక్షుడిగా కొనసాగుతున్న జనార్ధన్‌రెడ్డిని జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా పార్టీ అధిష్టానం నియమించింది. గతంలో బూత్ స్థాయి అధ్యక్షుడిగా పనిచేసిన సతీష్‌సాగర్ ప్రస్తుతం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సతీష్‌సాగర్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి తాను ఇన్నేళ్లుగా పడిన కష్టానికి తగిన గుర్తింపు లభించిందన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కొంపల్లి నేతలు రాజిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, అసెంబ్లీ కో– కన్వీనర్ శివాజీరాజుల సహకారంతో పార్టీ భవిష్యత్ కార్యక్రమాలను చేపడతానన్నారు.

చీరల పంపిణీ

జగద్గిరిగుట్ట: పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి ఆరోగ్యాన్ని ప్రసాదించే పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని మాజీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గూడ వరమ్మ అన్నారు. జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో తన పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సోమవారం చీరలు పంపిణీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ఐలయ్య, సాయిప్రవీణ్‌గౌడ్ మహేష్ తదితరులున్నారు

కమనీయం.. గోదా కల్యాణం


కూకట్‌పల్లి ఐడియల్ చెరువు సమీపంలోని రంగనాయక స్వామి ఆలయంలో..


ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో..

మోతీనగర్: పాండురంగనగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో డిసెంబర్ 16 నుంచి ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు సోమవారం వరకు ఘనంగా నిర్వహించారు. సోమవారం ముగింపు సందర్భంగా గోదా రంగనాథ స్వామి కల్యాణం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కార్య నిర్వాహణాధికారి జీఏకే కృష్ణ మాట్లాడుతూ.. అన్ని పండుగలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

వివేకానందనగర్‌లో..

వివేకానందనగర్‌లోని భూనీల వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాథ స్వామి కల్యాణంతో ఘనంగా ముగిశాయి. అమ్మవారికి మన్నేపల్లి వరుణ్‌కుమార్, సుస్మిత దంపతులు అమ్మవారికి బంగారు మంగళ సూత్రాలను ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్‌కు అందజేశారు. నాయకులు పిల్లి తిరుపతి, కలవల ఏడుకొండలు, బొంత హరికృష్ణ, కొక్కిరాల ప్రకాష్ రావు పాల్గొన్నారు.


భూనీల వేంకటేశ్వర స్వామి ఆలయంలో ..

కూకట్‌పల్లిలో..

మూసాపేట: కూకట్‌పల్లి ఐడియల్ చెరువు సమీపంలోని రంగనాయక స్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి రంగనాయక స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. భక్తుల నడుమ, వేద మంత్రాల సాక్షిగా స్వామి వారి కల్యాణం జరిగింది. కూకట్‌పల్లి, మూసాపేట పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తలంబ్రాలను వీక్షించారు. ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కల్యాణం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా భరత్‌నగర్ కాలనీలోని హరిహర క్షేత్రంలో కూడా గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు.

కేలండర్ల ఆవిష్కరణ


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి తదితరులు

ఆల్విన్‌కాలనీ: జగద్గిరిగుట్ట సగర సంఘం వారి నూతన సంవత్సరం కేలండర్‌ను పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట సగర సంఘం నూతన అధ్యక్షుడిగా నియమితుడైన నాగరాల రామకృష్ణ సాగర్, ప్రధాన కార్యదర్శి వేముల సుదర్శన్ సాగర్, కోశాధికారి సురాయపల్లి భీమయ్య సాగర్‌ను ఎమ్మెల్యే గాంధీ ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నుకోబడిన సగర సంఘం నాయకులు సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. సంజీవరెడ్డి, చంద్ర కాంతరావు, రామకృష్ణగౌడ్, జగద్గిరిగుట్ట సగర సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.పి.రాంసాగర్, సభ్యులు సత్యనారాయణ సాగర్, ఆర్.కె. దయాసాగర్, గోపాల్ సాగర్, సభ్యులు పాల్గొన్నారు.

బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బాలానగర్: బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాలానగర్‌లోని సామ్రాట్ హోటల్‌లో నూతన సంవత్సర కేలండర్‌ను సోమవారం బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతిరి సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, సంఘం నాయకులు

చైనా మాంజా విక్రయాలపై చర్యలు తీసుకోండి


సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి

జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటేశ్వరరెడ్డి

బంజారాహిల్స్: సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేసే వారు ప్రమాదకరమైన చైనా మాంజాను ఉపయోగిస్తే గుర్తించి ఆ మాంజాను ఎక్కడి నుంచి కొనుగోలు చేశారో తెలుసుకుని వారిపై చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటేశ్వరరెడ్డి సూచించారు. చైనా మాంజాపై అప్రమత్తంగా ఉండాలని, ఇదిచాలా ప్రమాదకరమని, ఎక్కడైనా చైనా మాంజాను వాడినా, అమ్మినా, సరఫరా చేసినా వారిపై చర్యలు ఉంటాయన్నారు. చైనా మాంజాను నిషేధించడం జరిగిందన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. సిబ్బంది ఎక్కడైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్న వారిని 2019లో 30 మందిపై, 2023లో 51 మందిపై, గత ఏడాది 83 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఏసీపీ వెంకటగిరి తెలిపారు.

ఐదు టిప్పర్లు సీజ్

బంజారాహిల్స్: నిషేధిత వేళల్లో తిరుగుతున్న ఐదు టిప్పర్లను బంజారాహిల్స్ ట్రాఫిక్ ఎస్ఐ వి.ప్రభాకర్‌రెడ్డి పట్టుకొని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఐదు టిప్పర్లను సీజ్ చేశారు. వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో ట్రాఫిక్ పోలీసులకు రద్దీ సమయంలో నో ఎంట్రీ ఉండగా ఈ టిప్పర్లు రాకపోకలు సాగిస్తున్నట్లు గుర్తించి వీటిని నడుపుతున్న మునిచందర్, ఎం.నాగరాజు, ఎం.బాబు, వి.గిరిబాబు, ఎం.సంతోష్‌లపై కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మరక్షణకు కరాటే శిక్షణ దోహదం


చిన్నారులను అభినందిస్తున్న బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరిశ్రీహరి

సనత్‌నగర్: ఆత్మరక్షణకు కరాటే శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుందని బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి అన్నారు. బేగంపేట డివిజన్ పాటిగడ్డలోని జీహెచ్ఎంసీ కరాటే శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతూ ప్రతిభను చాటుతున్న చిన్నారులను ఆమె అభినందించారు. కోచ్ చందుముదిరాజ్ ఆధ్వర్యంలో చిన్నారులు కార్పొరేటర్‌ను కలిసి వసతుల కల్పనతో పాటు అవసరమైన సరిపడా పరికరాలను అందజేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ క్రీడాకారులకు అవసరమైన పరికరాలు అందజేసేందుకు కృషి చేస్తానన్నారు.

'లక్షగొంతులు, వెయ్యిడప్పుల' పేరిట పతంగుల ఆవిష్కరణ


పతంగులను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గణేశ్, నాయకులు

రాయదుర్గం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రంతోపాటు చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా 'లక్ష గొంతులు, వెయ్యి డప్పుల' కార్యక్రమం పేరిట ప్రత్యేక పతంగులను తయారు చేయించారు. వాటిని రాయదుర్గంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు శ్యాంలెట్ గణేశ్‌మాదిగ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రచారం చేసేందుకే ఈ పతంగులను రూపొందించినట్లు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఊరపోచమ్మ ఆలయం వద్ద ఈ పతంగులను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహ, నాయకులు త్రినాథ్, మహేశ్, బాలు స్థానికులు పాల్గొన్నారు.